# గ్రామ, వార్డు సచివాలయ పరీక్షలు

## మోడల్ పేపర్

### కేటగిరీ - 1 ఉద్యోగాలు

మొత్తం ప్రశ్నలు: 150 | మార్కులు: 150 | సమయం: 2.30 గం.

### పార్ట్ – ఎ

**1.** ప్రశ్న గుర్తు స్థానంలో ఉండాల్సిన సంఖ్య?

| | |
|---|---|
| 1 | 3 |
| 2 | 36 |

| | |
|---|---|
| 2 | 3 |
| 4 | 81 |

| | |
|---|---|
| 4 | 1 |
| 6 | ? |

1) 121  2) 100  3) 89  4) 113

**2.** కింది పటంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



1) 5  2) 7  3) 8  4) 9

**3.** 

పాచికగా మార్చితే ఏది సరైంది?

1) 

2) 

3) 

4) 


**4.** 10,000, 11,000, 9,900, 10,890, 98,01, ......

1) 10,241  2) 10,423  3) 10,781  4) 10,929

**5.** ఎనిమిది సంవత్సరాల క్రితం రాజుకు వివాహం జరిగింది. అతని ప్రస్తుత వయసు పెళ్లి నాటి వయసుకు 6/5 రెట్లు. అతని పెళ్లి సమయంలో అతని సోదరి అతడి కంటే పది సంవత్సరాలు చిన్నది. ప్రస్తుతం రాజు చెల్లెలి వయసెంత?

1) 32 సంవత్సరాలు  2) 36 సంవత్సరాలు  3) 38 సంవత్సరాలు  4) 40 సంవత్సరాలు

**6.** 270 మీటర్ల పొడవైన రైలు గంటకు 120 కి.మీ వేగంతో ఎదురుగా గంటకు 80 కి.మీ. వేగంతో వస్తున్న మరో రైలును 9 సెకన్లలో దాటింది. అయితే రెండో రైలు పొడవు ఎంత?

1) 230 మీటరు  2) 240 మీటర్లు  3) 260 మీటర్లు  4) 320 మీటర్లు

**7.** కిందివాటిలో భిన్నమైంది ఏది?

1) 5  2) 12  3) 25  4) 36

**8.** రవి 40 కి.మీ. తూర్పు వైపు ప్రయాణించి, అక్కడి నుంచి ఉత్తరం వైపు 20 కి.మీ. ప్రయాణించాడు. అక్కడి నుంచి 20 కి. మీ. ఎడమవైపు ప్రయాణించాడు. అయితే అతడు బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఉన్నాడు?

1) 0 కి.మీ.  2) 10 కి.మీ.  3) $20\sqrt{2}$ కి.మీ.  4) 30 కి.మీ.



R-11,12,13-9-20

www.eenadupratibha.net
www.eenadupratibha.net

**9.** పరిభాషలో GECA అంటే 8642 అయితే HFBD అంటే?

1) 9735 2) 7953 3) 7935 4) 5379

**10.** $20 + 14 \div 35 - 10 \times 12 = 10$

ఏ రెండు గుర్తులను మారిస్తే పై సమీకరణం సరవుతుంది?

1) +, × 2) +, ÷ 3) −, + 4) ÷, ×

**11.** RTU : SUW : : CEF : ...

1) FGI 2) DGH 3) EGF 4) DFH

**12.** వృత్తం, చతురస్రం, త్రిభుజాలను చూపే వెన్ చిత్రమేది?

1)  2)  3)  4) 

**13.** P + Q అంటే Q కి తల్లి P

P × Q అంటే Q కి తండ్రి P

P − Q అంటే Q కి సోదరి P

X − Y + Z అయితే Z కి X ఏమవుతుంది?

1) పిన్ని 2) నాయనమ్మ 3) అమ్మమ్మ 4) సోదరి

**14.** గడియారంలో సమయం 10 : 25 నిమిషాలు అయితే పరివర్తన కాలం ఎంత?

1) $180°$ 2) $192\frac{1°}{2}$ 3) $195°$ 4) $197\frac{1°}{2}$

**15.** 

పై చిత్రాన్ని పూర్తి చేసేందుకు కావాల్సింది?

1)  2)  3)  4) 

**సూచన: (ప్ర: 16−20):** ఒక విశ్వవిద్యాలయంలో 1600 మంది అధ్యాపకులు ఉన్నారు. వీరిలో భిన్నమైన ఆరు సబ్జెక్టులను బోధించే అధ్యాపకులకు సంబంధించిన నిష్పత్తులను శాతాల రూపంలో పేర్కొన్నారు.




**సబ్జెక్టుల వారీగా పురుష, స్త్రీ అధ్యాపకుల మధ్య నిష్పత్తి**

| సబ్జెక్టు | పురుషులు : మహిళలు |
|---|---|
| గణితం | 3 : 4 |
| బోటనీ | 5 : 3 |
| హిందీ | 1 : 3 |
| కెమిస్ట్రీ | 1 : 7 |
| ఫిజిక్స్ | 9 : 5 |
| జువాలజీ | 7 : 9 |

www.eenadupratibha.net

**16.** హిందీ సబ్జెక్టులో పురుష, మహిళా అధ్యాపకులు, గణితం, కెమిస్ట్రీ మహిళా అధ్యాపకుల్లో ఎంత శాతం?

1) 58% 2) 43% 3) 47% 4) 51%

**17.** జువాలజీ బోధించే మొత్తం అధ్యాపకులకు కెమిస్ట్రీ, బోటనీ పురుష అధ్యాపకులకు మధ్య తేడా ఎంత?

1) 192 2) 182 3) 146 4) 136

**18.** జువాలజీ బోధించే మహిళా అధ్యాపకులకు హిందీ బోధించే పురుష అధ్యాపకులకు తేడా ఎంత?

1) 150 2) 153 3) 156 4) 160

**19.** విశ్వవిద్యాలయంలోని మొత్తం పురుష అధ్యాపకులు ఎంతమంది?

1) 668 2) 696 3) 702 4) 712

**20.** ఫిజిక్స్ బోధించే మహిళా అధ్యాపకులకు, గణితం బోధించే పురుష అధ్యాపకులకు మధ్య నిష్పత్తి ఎంత?

1) 5 : 9 2) 2 : 9 3) 3 : 7 4) 5 : 3

**సూచన:** కింది గద్యాన్ని చదివి 21 నుంచి 25 వరకు ఉన్న ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

తానును బలభద్రుండును బెన్నుద్దులై ఇతర వలవులెల్ల నుద్దించుకొని చిఱుద్దులై వచ్చిన సమయంబున విభజించుకొని రెండు గముల వారై మార్గంబులందుఁ దృణదారు శిలా కల్పితంబులగు గురులొడ్డి కందుక శిలాది ప్రక్షేపణంబుల లక్ష్యంబులఁదాఁకవైచి జయపరాజయ నిర్ణయంబుల గైకొని వాహ్యావాహక లక్షణంబుల జేతలను నిర్జితులు వహించి క్రీడించుచు బలరామునికి వానిచందం బురహస్యంబున నెఱింగించి పసులవెల్బుచు భాండీరకంబను వటంబు సేరి రాసమయంబునఁ గ్రీడయందు శ్రీదామ నామధేయుండైన గోపకుండు శ్రీకృష్ణుని వహించి భద్రసేనుండు వృషభునెక్కించుకొనియె. బలభద్రుండు ప్రలంబు నారోహించె నప్పుడు.

**21.** భాండీరకం అనేది?

1) చింతచెట్టు 2) మర్రిచెట్టు 3) మద్దిచెట్టు 4) రావిచెట్టు

**22.** శ్రీకృష్ణుడిని తనపై ఎక్కించుకుని మోసింది ఎవరు?

1) శ్రీదాముడు 2) ప్రలంబాసరుడు 3) భద్రసేనుడు 4) బలరాముడు

**23.** ప్రలంబాసురుని విషయాన్ని రహస్యంగా చెప్పింది ఎవరు?

1) భద్రసేనుడు 2) శ్రీదాముడు 3) శ్రీకృష్ణుడు 4) బలరాముడు

**24.** 'వల్లవులు' అంటే?

1) రాక్షసులు 2) దేవతలు 3) ఆటగాళ్లు 4) గోపాలకులు

**25.** క్రీడలో ఓడింది ఎవరు?

1) శ్రీకృష్ణుడు 2) శ్రీదాముడు 3) వృషభుడు 4) బలరాముడు

**26.** He gave …... all his bad habits because of his wife.

Choose the best option to fill in the blank.

1) in 2) up 3) down 4) over

**27.** Choose the sentence that is grammatically perfect.

1) It rains since morning.

2) It is raining since morning.

3) It has rained for morning.

4) It has been raining since morning.

**28.** Rithwik will go to Chennai tomorrow, ……

Choose the correct question tag for the sentence above.

1) won't he? 2) does he? 3) doesn't he? 4) isn't he?

**29.** Choose the expression that can be used to praise your subordinate?

1) Best of luck! 2) Cheers!

3) You know nothing! 4) Well done!

**30.** Choose the grammatically correct interrogative sentence from the following.

1) What you want is not ready? 2) How long the queue is?

3) Have you done it? 4) He knows who is there?

**Directions (Q.no.31-35):** Read the following passage and choose the correct options for the questions that follow.

This is a great lesson for all of us to learn, that in all matters the two extremes are alike. The extreme positive and the extreme negative are always similar. When the vibrations of light are too slow we do not see them, nor do we see them when they are too rapid. So is with sound; when very low in pitch we do not hear it, when very high we do not hear it either. Of like nature is the difference between resistance and non-resistance. One man does not resist because he is weak, lazy and cannot; because he will not; the other man knows that he can strike an irresistible blow if he likes; yet he not only does not strike, but blesses his enemies. The one who from weakness resists not commits a sin, and as such cannot receive any benefit from the non-resistance, while the other would commit a sin by offering resistance. **– Swami Vivekananda**

**31.** "……… in all matters two extremes are alike", means:

1) Powerful men always gain success.

2) All human beings are of same characters.

3) Boys and girls are equally talented.

4) The extreme positive and the extreme negative are alike.

**32.** When the sound is in low pitch:

1) we fail to hear it 2) we can hear it easily 3) it pleases us 4) we feel dizzy

**33.** Too rapid vibrations of light:

1) can be easily seen 2) cannot be seen

3) should be enjoyed 4) Both (2) and (3) are correct

**34.** The one who resists is different from a man who does not resist, because of his:

1) nature 2) weakness 3) strength 4) laziness

**35.** The word 'irresistible' means:

1) tied so closely that it cannot be separated

2) so strong that it cannot be stopped

3) that cannot be changed back

4) so valuable that it cannot be replaced

**36.** 2020 జులై 30న జరిగిన బ్రిక్స్ దేశాల పర్యావరణ మంత్రుల వీడియో కాన్ఫరెన్స్ సదస్సుకు అధ్యక్షత వహించిన దేశం?

1) ఇండియా 2) బ్రెజిల్ 3) రష్యా 4) చైనా

**37.** ఉన్నత్ భారత్ అభియాన్ (యూబీఏ) అనే కార్యక్రమం ఏ కేంద్ర మంత్రిత్వ శాఖకు చెందింది?

1) మానవ వనరుల అభివృద్ధి శాఖ 2) శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ

3) అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ 4) భూగర్భ జలవనరుల శాఖ

**38.** ఫ్రాన్స్ నుంచి భారత్ కొనుగోలు చేసిన 5 రాఫెల్ యుద్ధ విమానాలు అంబాలా వైమానిక స్థావరానికి చేరుకున్నాయి. ఈ స్థావరం ఏ రాష్ట్రంలో ఉంది?

1) రాజస్థాన్ 2) హరియాణా 3) గుజరాత్ 4) ఉత్తర్ ప్రదేశ్

**39.** హమీద్ బకయోకో ఇటీవల ఏ దేశ ప్రధానమంత్రిగా నియమితులయ్యారు?

1) ఇండోనేసియా 2) థాయ్‌లాండ్ 3) సింగపూర్ 4) ఐవరీకోస్ట్

**40.** బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) అలోక్ వర్మ 2) అశోక్ లావాసా 3) హన్విత్ మనీష్ 4) రాకేష్ ఆస్థానా

**41.** ఇటీవల మరణించిన భారత మాజీ క్రికెటర్ చేతన్ చౌహాన్ ఏ రాష్ట్ర కేబినెట్ మంత్రిగా వ్యవహరించారు?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) మధ్యప్రదేశ్ 3) మహారాష్ట్ర 4) పశ్చిమ్ బెంగాల్

**42.** ఉమ్మడి హిందూ కుటుంబ ఆస్తిలో కొడుకులతో పాటు కూతుళ్లకు సమాన హక్కులు ఉంటాయని ఇటీవల తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ముగ్గురు న్యాయమూర్తుల్లో లేనివారు ఎవరు?

1) జస్టిస్ అరుణ్‌మిశ్రా 2) జస్టిస్ ఎస్.నజీర్

3) జస్టిస్ ఆర్.ఎఫ్.నారిమన్ 4) జస్టిస్ ఎం.ఆర్.షా

**43.** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నూతన ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

1) అరవింద్ సక్సేనా 2) ప్రదీప్ కుమార్ జోషి

3) అతుల్ భరద్వాజ్ 4) మోహన్ చంద్రకుమార్

**44.** ఆంధ్రప్రదేశ్ నూతన పారిశ్రామిక విధానం 2020-23లో భాగంగా 'వైఎస్సార్ ఏపీ వన్' కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 2020 ఆగస్టు 1 2) 2020 ఆగస్టు 5 3) 2020 ఆగస్టు 10 4) 2020 ఆగస్టు 8

**45.** 'మూడ్ ఆఫ్ ది నేషన్' పేరుతో ఇండియా టుడే నిర్వహించిన సర్వే ప్రకారం దేశంలో అత్యుత్తమ ముఖ్యమంత్రులుగా వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచింది?

1) యోగి ఆదిత్యనాథ్ (ఉత్తర్ ప్రదేశ్), అరవింద్ కేజ్రీవాల్ (దిల్లీ), వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్)

2) యోగి ఆదిత్యనాథ్ (ఉత్తర్ ప్రదేశ్), వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్), అరవింద్ కేజ్రీవాల్ (దిల్లీ)

3) అరవింద్ కేజ్రీవాల్ (దిల్లీ), యోగి ఆదిత్యనాథ్ (ఉత్తర్ ప్రదేశ్), వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్)

4) వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్), యోగి ఆదిత్యనాథ్ (ఉత్తర్ ప్రదేశ్), అరవింద్ కేజ్రీవాల్ (దిల్లీ)

**46.** క్వాంటం కంప్యూటర్లలో సమాచారాన్ని నిల్వచేసేవి?

1) బిట్లు 2) క్యూబిట్లు 3) క్వాంటం బైట్లు 4) క్యూబైట్లు

**47.** CPUలో ఉండే ముఖ్యమైన భాగాలు ఏవి?

1) మెమరీ యూనిట్ 2) కంట్రోల్ యూనిట్

3) అర్థమెటిక్ అండ్ లాజిక్ యూనిట్ 4) పైవన్నీ

www.eenadupratibha.net

**48.** సాంకేతిక సమాచారాన్ని విశ్లేషించే కంప్యూటర్ వేగాన్ని దేనితో కొలుస్తారు?

1) గిగాబైట్స్ పర్ సెకన్ 2) రాండమ్ మెమొరీ పర్ మినిట్

3) ఫ్లోటింగ్ పాయింట్ ఆపరేషన్స్ పర్ సెకన్ 4) రీడ్ ఓన్లీ మెమొరీ పర్ సెకన్

**49.** సూపర్ కంప్యూటర్లకి ర్యాంకింగ్స్‌ను కేటాయించే TOP - 500 జాబితాలో మొదటి స్థానం పొందింది?

1) ఫుగాకు - జపాన్ 2) సమ్మిట్ - USA

3) సియెర్రా - USA 4) పరంశివాయ్ - ఇండియా

**50.** Floating - point operation per second (Flops) దేన్ని సూచిస్తుంది?

1) సూపర్ కంప్యూటర్ వేగాన్ని 2) క్షిపణి వేగాన్ని

3) శాటిలైట్ వేగాన్ని 4) ఏదీకాదు

**51.** గాలి ద్వారా పరాగసంపర్కం జరిపే మొక్కలు?

1) ఆర్కిడ్‌లు 2) లెగ్యూమ్ మొక్కలు

3) నూనె మొక్కలు 4) గడ్డిజాతి మొక్కలు

**52.** కంటిలోని కార్నియాలో ఉండే మూలకణాలను ఏమంటారు?

1) హిమటోపాయిటిక్ మూలకణాలు 2) కాగ్నిటివ్ మూలకణాలు

3) హిస్టోసొమాటిక్ మూలకణాలు 4) లింబల్ మూలకణాలు

**53.** మనుషుల్లో సాధారణంగా హృదయ స్పందన రేటు?

1) 55 2) 95 3) 120 4) 72

**54.** బ్లూ బేబీ అంటే?

1) ఒక ఇంగ్లిష్ సినిమా పేరు 2) గుండె సంబంధ అనారోగ్యంతో జన్మించిన శిశువు

3) ఒక నవల 4) ఏదీకాదు

**55.** సాధారణ ట్యూబ్‌లైట్‌లో ఏ లోహపు ఆవిరులు నింపుతారు?

1) ప్లాటినం 2) కాల్షియం

3) పాదరసం 4) అల్యూమినియం

**56.** 'క్విక్ సిల్వర్' అని ఏ లోహాన్ని అంటారు?

1) పాదరసం 2) బ్రోమిన్ 3) కాల్షియం 4) వెండి

**57.** అణురియాక్టర్‌లో ఇమిడి ఉన్న సూత్రం?

1) అనియంత్రిత కేంద్రక విచ్ఛిత్తి 2) నియంత్రిత కేంద్రక విచ్ఛిత్తి

3) కేంద్రక సంలీనం 4) కాంతి విద్యుత్ ఫలితం

**58.** 2021 లో ప్రయోగించనున్న చంద్రయాన్-3, గత సంవత్సరం ప్రయోగించిన చంద్రయాన్-2 మధ్య ప్రధాన వ్యత్యాసం ...

1) లాండర్ 2) రోవర్ 3) ఆర్బిటర్ 4) పైవన్నీ

**59.** స్కైరూట్ ఏరోస్పేస్ అనే ప్రైవేట్ రంగ సంస్థ పరీక్షించిన చివరి దశ రాకెట్ ఇంజిన్‌కి ఎవరి పేరు పెట్టారు?

1) ఏపీజే అబ్దుల్ కలాం 2) సర్ సీవీ రామన్

3) హోమీ జే బాబా 4) యూఆర్ రావు

**60.** సారాబాయ్ క్రేటర్‌ని గుర్తించిన ఇస్రో మిషన్ ఏది?

1) మంగళ్‌యాన్ 2) చంద్రయాన్-2 3) చంద్రయాన్-1 4) ఆస్ట్రోశాట్

**61.** హైపర్‌సోనిక్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్ వెహికల్‌ని విజయవంతంగా పరీక్షించిన సంస్థ ఏది?

1) ISRO 2) DRDO 3) IAF 4) CSIR

**62.** ప్రపంచంలోనే అత్యంత వేగంతో ప్రయాణించే బ్రహ్మోస్ క్రూయిజ్ మిస్సైల్‌ని, వైమానిక దళానికి చెందిన ఏ యుద్ధ విమానాలకు అమర్చారు?

1) మిగ్ - 29 2) సుఖోయ్ - 20MKI 3) F-16 4) సుఖోయ్ - 30MKI

**63.** K - శ్రేణి లేదా కలాం శ్రేణి క్షిపణులు ఏ తరహా మిస్సైల్స్?

1) గగనతలం నుంచి గగనతలానికి ప్రయోగించేవి.

2) గగనతలం నుంచి ఉపరితలానికి ప్రయోగించేవి

3) జలాంతర్గాముల నుంచి ప్రయోగించే బాలిస్టిక్ మిస్సైల్స్

4) జలాంతర్గాముల నుంచి ప్రయోగించే క్రూయిజ్ మిస్సైల్స్

**64.** న్యూటన్ ఏ నియమానికి జడత్వ నియమం అని పేరు?

1) మూడో నియమం 2) రెండో నియమం

3) మొదటి నియమం 4) ఏదీకాదు

**65.** పాల తెల్లదనాన్ని వివరించే కాంతి ధర్మం?

1) వ్యతికరణం 2) పరిక్షేపణం 3) విక్షేపణం 4) ధ్రువణం

**66.** ధ్వని వేగం ఎందులో అధికం?

1) గాలి 2) శూన్యం 3) నీరు 4) స్టీల్

**67.** ఐక్యరాజ్యసమితి అమల్లోకి తెచ్చిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో (SDG) భాగం కానిది?

1) ఆకలిని నిర్మూలించడం, ఆహార భద్రతను సాధించడం, సుస్థిర వ్యవసాయం

2) పట్టణాలు, మానవ ఆవాసాలు సురక్షితంగా, సుస్థిరంగా ఉండేలా చేయడం

3) హెచ్ఐవీ/ ఎయిడ్స్, మలేరియా, ఇతర వ్యాధుల నివారణ

4) శీతోష్ణస్థితిలో వచ్చే మార్పులు, వాటి ప్రభావాలను అరికట్టడం

**68.** కింది అంశాలను పరిశీలించండి.

a) 1986 లో భారత ప్రభుత్వం 18 బయోస్ఫియర్లను ప్రారంభించింది. ఇందులో ప్రస్తుతం 11 బయోస్ఫియర్లు యునెస్కో జాబితాలో గుర్తింపు పొందాయి.

b) భారత పార్లమెంట్ 2002 - జీవవైవిధ్య చట్టాన్ని ఆమోదించి, 2003, అక్టోబరు 1 నుంచి అమల్లోకి తెచ్చింది. ఇండియా ప్రపంచంలో 12వ మెగా బయోడైవర్సిటీ.

1) a మాత్రమే 2) b మాత్రమే

3) a, b రెండూ సరైనవి 4) a, b రెండూ సరైనవి కావు

**69.** కిందివాటిలో సరిహద్దులు గుర్తించనివి?

1) అభయారణ్యాలు 2) జాతీయపార్కులు

3) చిత్తడి నేలలు 4) జంతు ప్రదర్శనశాలలు

**70.** ఐకరాజ్యసమితి శీతోష్ణస్థితి మార్పు కన్వెన్షన్ చట్రం (UNFCCC)లో మొత్తం 26 ఆర్టికల్స్ ఉన్నాయి. ఇందులోని అయిదో ఆర్టికల్‌లో ఏ అంశాన్ని పొందుపరిచారు?

1) విద్యా - ప్రజాసమూహం
2) విధులు - సమావేశాలు
3) పరిశోధన - వ్యవస్థ పర్యవేక్షణ
4) రిజర్వేషన్ల ప్రస్తావన

**71.** కింది అంశాలను పరిశీలించండి.

a) జీవవైవిధ్యం (Biodiversity) పదాన్ని 1986 లో యూఎస్‌ఏ శాస్త్రవేత్త వాల్టర్‌రాసన్ ప్రతిపాదించగా, 1992 రియో-డి-జెనిరో ధరిత్రీ సదస్సులో చట్టంగా ఆమోదించారు.

b) భారత పార్లమెంట్ జీవవైవిధ్య చట్టాన్ని 2002లో ఆమోదించగా, చెన్నై కేంద్ర కార్యాలయంగా 2003 అక్టోబరు 1 నుంచి అమల్లోకి వచ్చింది.

c) ప్రపంచంలోనే అతిపెద్ద జీవవైవిధ్య దేశం బ్రెజిల్ కాగా, ఇండియా పన్నెండో మెగా జీవవైవిధ్య దేశం.

1) a సరైంది
2) b, c సరైనవి
3) a, c సరైనవి
4) a, b, c సరైనవి

**72.** కిందివాటిని జతపరచండి.

| జాబితా–I | జాబితా–II |
|---|---|
| i) జాతీయ హరిత ట్రైబ్యునల్ చట్టం | a) 2018 |
| ii) జాతీయ కార్యాచరణ ప్రణాళిక శీతోష్ణస్థితి మార్పు | b) 2016 |
| iii) అంతర్జాతీయ సౌరకూటమి మొదటి సదస్సు | c) 2010 |
| iv) పృథ్వీ సదస్సు | d) 2002 |
| | e) 1992 |

| | i | ii | iii | iv |
|---|---|---|---|---|
| 1) | a | b | c | d |
| 2) | d | c | b | a |
| 3) | c | b | a | e |
| 4) | c | b | a | d |

**73.** కింది వాక్యాలను పరిశీలించండి.

a) ఐక్యరాజ్యసమితి 2000, సెప్టెంబరులో ఎనిమిది అంశాల ద్వారా సహస్రాభివృద్ధి లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా అమలు చేసింది.

b) 2002, ఆగస్టులో దక్షిణాఫ్రికాలోని జోహెన్స్‌బర్గ్ వేదికగా 'ప్రపంచ సుస్థిరాభివృద్ధి సదస్సు'ను నిర్వహించారు.

c) ఐక్యరాజ్యసమితి 1972, జూన్ 5-16 మధ్య స్వీడన్‌లోని స్టాక్‌హోంలో 'ప్రపంచ తొలి మానవ పర్యావరణ సదస్సు'ను నిర్వహించింది.

1) a సరైంది
2) b సరైంది
3) a, c సరైనవి
4) a, b, c సరైనవి

**74.** 1970 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ఎర్త్ డే నిర్వహిస్తున్నారు. 2020 సంవత్సరానికి సంబంధించి ఎర్త్ డే ఇతివృత్తం ఏమిటి?

1) పర్యావరణ మార్పు చర్య
2) శీతోష్ణస్థితి మార్పు చర్య
3) సుస్థిరాభివృద్ధి చర్య
4) జీవవైవిధ్య మార్పు చర్య

**75.** 2020 మేలో విశాఖపట్టణంలోని ఎల్‌జీ పాలిమర్స్ కెమికల్ ప్లాంట్ దుర్ఘటనలో వెలువడిన వాయువు?

1) స్టైరీన్ మోనోమర్ గ్యాస్
2) మిథైల్ ఐసోసైనేట్
3) కార్బైడ్ గ్యాస్
4) అమ్మోనియా గ్యాస్

## పార్ట్ - బి

**76.** ఆంధ్రాలో వందేమాతరం ఉద్యమాన్ని ప్రచారం చేసిన జాతీయ నాయకుడు?

1) బాలగంగాధర్ తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) అనిబిసెంట్ 4) లాలాలజపతి రాయ్

**77.** 1757 నాటి బొబ్బిలి యుద్ధానికి కారకుడైన ఫ్రెంచి సేనాని?

1) డూప్లే 2) బుస్సీ 3) రాబర్ట్ క్లైవ్ 4) కారన్ ప్లాస్

**78.** భారతదేశంలో పోర్చుగీసువారి ప్రధాన వర్తక స్థావరం?

1) కాలికట్ 2) గోవా 3) చిట్టగాంగ్ 4) పుదుచ్చేరి

**79.** ఆంధ్ర పత్రికను ప్రారంభించింది?

1) కొండా వెంకటప్పయ్య 2) కాశీనాథుని నాగేశ్వరావు పంతులు
3) ముట్నూరి కృష్ణారావు 4) పార్థసారథినాయుడు

**80.** మౌర్యుల కాలంలో కోశాధికారిని ఏమని పిలిచేవారు?

1) సంగ్రహిత 2) భాగదుష 3) సన్నిదాత 4) సమాహర్త

**81.** బౌద్ధ మతాన్ని స్వీకరించిన ఏకైక విష్ణుకుండిన రాజు?

1) గోవిందవర్మ 2) దామోదరవర్మ 3) మాధవవర్మ 4) ఎవరూ కాదు

**82.** ఆంధ్ర రాష్ట్ర అధికార చిహ్నం పూర్ణకుంభం ఏ గుహాలయాల్లో ఉంది?

1) అజంతా గుహలు 2) బెలూమ్ గుహలు
3) భైరవకొండ గుహలు 4) ఉండవల్లి గుహలు

**83.** కిందివాటిని జతపరచండి.

i) అథనేషియస్ a) పర్షియా
ii) అబ్దుల్ రజాక్ b) మొరాకో
iii) ఇబన్ బటూట c) పోర్చుగల్
iv) న్యూనిజ్ d) రష్యా

1) i-a, ii-b, iii-c, iv-d 2) i-d, ii-a, iii-b, iv-c
3) i-b, ii-d, iii-a, iv-c 4) i-c, ii-a, iii-b, iv-d

**84.** కిందివాటిలో పాల్కురికి సోమనాథుడి రచన కానిది?

1) బసవ పురాణం 2) పండితారాధ్య చరిత్ర
3) అనుభవసారం 4) ఖండఖాద్యక

**85.** భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన తొలి ఆంధ్రుడు ఎవరు?

1) భోగరాజు పట్టాభి సీతారామయ్య
2) పి. ఆనందాచార్యులు
3) గాజుల లక్ష్మీనరసు
4) పార్థసారథినాయుడు

**86.** రాజ్యాంగ సభకు సంబంధించి సరైన సమాధానాన్ని గుర్తించండి.

1) 1946లో పరోక్ష ఎన్నికల ద్వారా రాజ్యాంగసభకు ఎన్నికైన సభ్యుల సంఖ్య - 389

2) స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగసభలో సభ్యుల సంఖ్య - 299

3) రాజ్యాంగ సభకు తాత్కాలిక అధ్యక్షుడిగా డా. సచ్చిదానంద సిన్హా, శాశ్వత అధ్యక్షుడిగా డా. బాబూ రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు.

4) పైవన్నీ

**87.** ఎన్నో రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజీవ్‌గాంధీ ప్రభుత్వం వయోజన ఓటుహక్కు కనీస వయోపరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించింది?

1) 61వ రాజ్యాంగ సవరణ చట్టం - 1988
2) 62వ రాజ్యాంగ సవరణ చట్టం -1988
3) 63వ రాజ్యాంగ సవరణ చట్టం - 1989
4) 64 వ రాజ్యాంగ సవరణ చట్టం -1989

**88.** రాజ్యాంగ రచనకు రాజ్యాంగ సభ ఏర్పాటు చేసిన ఆయా కమిటీలు, వాటి అధ్యక్షులకు సంబంధించి సరైంది?

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| a) రాజ్యాంగ ముసాయిదా కమిటీ | i) డా. బి. ఆర్. అంబేద్కర్ |
| b) కేంద్ర రాజ్యాంగ కమిటీ | ii) హెచ్. సి. ముఖర్జీ |
| c) స్టీరింగ్ కమిటీ, రూల్స్ కమిటీ | iii) జవహర్‌లాల్ నెహ్రూ |
| d) అల్పసంఖ్యాక వర్గాల ఉపకమిటీ | iv) డా. బాబూ రాజేంద్రప్రసాద్ |

1) a-i, b-iii, c-ii, d-iv
2) a-i, b-iii, c-iv, d-ii
3) a-i, b-ii, c-iii, d-iv
4) a-i, b-iv, c-ii, d-iii

**89.** 6 నుంచి 14 ఏళ్ల వయసున్న బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను నిర్దేశించారు. దీని కోసం 86వ రాజ్యాంగ సవరణ చట్టం - 2002 ద్వారా రాజ్యాంగానికి చేర్చిన ఆర్టికల్?

1) ఆర్టికల్ 21(A)
2) ఆర్టికల్ 22(A)
3) ఆర్టికల్ 23(A)
4) ఆర్టికల్ 24(A)

**90.** రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘించకుండా ఆర్టికల్ 368 ప్రకారం పార్లమెంట్ రాజ్యాంగాన్ని సవరించవచ్చని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొంది?

1) మినర్వామిల్స్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (1980)

2) గోలక్‌నాథ్ Vs స్టేట్ ఆఫ్ పంజాబ్ (1967)

3) కేశవానంద భారతి Vs స్టేట్ ఆఫ్ కేరళ (1973)

4) శంకరీ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (1951)

**91.** రాజ్యాంగంలోని 18వ భాగంలో పేర్కొన్న రాష్ట్రపతి అత్యవసర పరిస్థితి అధికారాలకు సంబంధించి సరికానిది?

1) ఆర్టికల్ 352 - జాతీయ అత్యవసర స్థితి

2) ఆర్టికల్ 356 - రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన

3) ఆర్టికల్ 360 - ఆర్థిక అత్యవసర స్థితి

4) ఆర్టికల్ 362 - ఆంతరంగిక అత్యవసర పరిస్థితి

www.eenadupratibha.net

**92.** భారత ప్రధానమంత్రులు, ఒప్పందాలకు సంబంధించి సరైన జతను గుర్తించండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| a) లాల్‌బహదూర్‌శాస్త్రి | i) చైనాతో పంచశీల ఒప్పందం |
| b) జవహర్‌లాల్ | ii) పాకిస్థాన్‌తో నెహ్రూ సిమ్లా ఒప్పందం |
| c) ఇందిరాగాంధీ | iii) విదేశాంగ విధానంలో లుక్‌ఈస్ట్ విధానం |
| d) పి.వి.నరసింహారావు | iv) పాకిస్థాన్‌తోతాష్కెంట్ ఒప్పందం |

1) a-iv, b-i, c-ii, d-iii
2) a-iii, b-i, c-ii, d-iv
3) a-iv, b-i, c-iii, d-ii
4) a-i, b-iv, c-ii, d-iii

**93.** పార్లమెంట్ ఉభయ సభల మధ్య సాధారణ బిల్లుల ఆమోదం విషయంలో విభేదాలు ఏర్పడితే ఆర్టికల్ 108 ప్రకారం రాష్ట్రపతి ఏర్పాటుచేసే ఉభయ సభల సంయుక్త సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1) ప్రధానమంత్రి
2) రాష్ట్రపతి
3) ఉపరాష్ట్రపతి
4) లోక్‌సభ స్పీకర్

**94.** దేశంలో అతి పురాతనమైన ఏ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపక్ష పార్టీకి చెందినవారు అధ్యక్షత వహిస్తారు?

1) ప్రభుత్వ రంగ సంస్థల సంఘం
2) ప్రభుత్వ ఖాతాల సంఘం
3) అంచనాల సంఘం
4) పార్లమెంటరీ వ్యవహారాల సంఘం

**95.** సుప్రీంకోర్టు అధికారాలకు సంబంధించి సరైంది?

1) ఆర్టికల్ 32 - ప్రాథమిక హక్కుల సంరక్షణకు అయిదు రకాల రిట్ల జారీ
2) ఆర్టికల్ 143 - రాష్ట్రపతికి న్యాయ సలహా
3) ఆర్టికల్ 136 - ప్రత్యేక అప్పీళ్లకు (SLP) అనుమతి
4) పైవన్నీ

**96.** 2001 జనాభా లెక్కల ప్రకారం దేశంతో పోల్చినప్పుడు రాష్ట్రానికి సంబంధించి సరైంది.

1) దశాబ్ద జనాభా వృద్ధిరేటు దేశ సగటు కంటే అధికం
2) రాష్ట్ర జనసాంద్రత 2011లో దేశం కంటే తక్కువ
3) దేశంలో కంటే రాష్ట్రంలో అక్షరాస్యత ఎక్కువ
4) స్త్రీ, పురుష నిష్పత్తి దేశ సగటు కంటే రాష్ట్రంలో తక్కువ

**97.** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కో చౌకధరల దుకాణం సగటున ఎన్ని కుటుంబాలకు వస్తువులు అందిస్తోంది?

1) 550 2) 460 3) 495 4) 565

**98.** ఆహారభద్రత చట్టం- 2013 కింద మన రాష్ట్రంలో ఎన్ని పేద కుటుంబాలకు సబ్సిడీ బియ్యం అందిస్తున్నారు?

1) 1.1 కోట్లు 2) 1.77 కోట్లు 3) 1.0 కోట్లు 4) 1.47 కోట్లు

**99.** 2019 నాటికి మన రాష్ట్ర విస్తీర్ణంలో ఎంతశాతం భూమి అడవుల కింద ఉంది?

1) 25% 2) 23.5% 3) 22.6% 4) 22%

**100.** 2019-20 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం ఆ ఏడాదిలో జీఎస్‌డీపీలో ముందస్తు అంచనాల ప్రకారం ఎంత వృద్ధి రేటు నమోదైంది?

1) 8.16% 2) 8.36% 3) 7.8% 4) 6.7%

www.eenadupratibha.net

**101.** వైఎస్ఆర్ రైతు భరోసా పథకం కింద ఏడాదికి ఒక రైతుకు అందుతున్న పెట్టుబడి సాయంలో కేంద్ర, రాష్ట్ర వాటాలు?

1) 50 : 50 2) 45 : 55 3) 55 : 45 4) 40 : 60

**102.** ఈ-నామ్ మార్కెటింగ్ కింద రాష్ట్రంలోని మార్కెట్ దేశంలోనే అత్యధిక వ్యాపార విలువను ఆర్జించింది. అది ఏ నగరానికి చెందింది?

1) విజయవాడ 2) కర్నూలు 3) విశాఖపట్నం 4) గుంటూరు

**103.** డాక్టర్.వైఎస్ఆర్ నవోదయం పథకం దేనికి సంబంధించింది?

1) ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన
2) కొవిడ్ ఆసుపత్రుల్లో వసతుల కల్పన
3) చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి
4) గిరిజన తెగలకు భూమి హక్కులు అందించడం

**104.** రాష్ట్రంలోని ప్రైవేటు వాహన డ్రైవర్లు, యజమానులకు రూ.పదివేల సాయం అందించే వైఎస్ఆర్ వాహనమిత్ర పథకం ఎప్పుడు ప్రారంభమైంది?

1) 2019 అక్టోబరు 4
2) 2019 జులై 11
3) 2019 జనవరి 1
4) 2020 జనవరి 1

**105.** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఏడాదిలో పని దినాలు కల్పించడంలో మన రాష్ట్రం దేశంలో ఎన్నో స్థానంలో నిలిచింది?

1) 1 2) 3 3) 4 4) 5

**106.** 'ప్రతి సమాజం తనదైన ఒక సంస్కృతిని కలిగి ఉంటుంది. వ్యక్తుల సంబంధ బాంధవ్యాలకు ఈ సంస్కృతే మూలాధారం. ఇందులో విజ్ఞానం, నమ్మకాలు, కళలు, నీతిసూత్రాలు, చట్టాలు, ఆచార వ్యవహారాలు, సమాజంలోని సభ్యుడిగా మనిషి సంపాదించిన ఇతర సామర్థ్యాలు ఉంటాయి' అని అభిప్రాయపడింది?

1) టైలర్
2) మెకైవర్
3) గ్రీన్
4) విలియం గ్రాహం సమ్నర్

**107.** 'మనువు' ప్రకారం అత్యంత సర్వోన్నతమైన వివాహ పద్ధతి ఏది?

1) దేవర వివాహం
2) మేనరికం
3) జ్ఞాతి వివాహం
4) భార్యా భగినీ వివాహం

**108.** కుటుంబ వ్యవస్థకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) కేంద్రక కుటుంబం అనేది సార్వత్రిక సామాజిక బృందం
2) విస్తృత కుటుంబంలో రెండుగానీ, అంతకు మించి గానీ కేంద్రక కుటుంబాలు ఉంటాయి.
3) ఉమ్మడి కుటుంబం అనేది ఒక విధంగా విస్తృత కుటుంబమే, అయితే ఉమ్మడి కుటుంబం విస్తృత కుటుంబంతో పోలిస్తే కొంచెం పెద్దది.
4) పైవన్నీ సరైనవే

**109.** కులాన్ని ఒకే పేరున్న కుటుంబాల సముదాయంగా పేర్కొన్నది ఎవరు?

1) కార్ల్‌మాన్‌హామ్ 2) ఆగ్‌బర్న్ 3) నిమ్‌కాఫ్ 4) రిస్లే

**110.** నర్మదా బచావ్ ఆందోళన్‌కు నాయకత్వం వహించింది ఎవరు?

1) సుందర్‌లాల్ బహుగుణ
2) అరుంధతీరాయ్
3) బాబా ఆమ్టే
4) మేధాపాట్కర్

**111.** 'శ్రీ నారాయణ ధర్మ పరిపాలన ఉద్యమాన్ని' నారాయణ గురు ఎక్కడ ప్రారంభించారు?

1) మహారాష్ట్ర 2) కేరళ 3) మద్రాస్ 4) పంజాబ్

**112.** భారత రాజ్యాంగంలోని ఏ అధికరణ 'బేగర్' లేదా వెట్టిచాకిరీ, ఇతర సాంఘిక దురాచార రూపాలను నిషేధించింది?

1) అధికరణ 17 2) అధికరణ 18 3) అధికరణ 23(1) 4) అధికరణ 24(1)

**113.** బాలకార్మిక నిషేధ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?

1) 1929 2) 1986 3) 1992 4) 1994

**114.** 'సాంఘిక బహిష్కరణ' (Social Exclusion) అనే పదాన్ని తొలిసారిగా ఏ దేశంలో ఉపయోగించారు?

1) ఫ్రాన్స్ 2) అమెరికా 3) ఇంగ్లండ్ 4) రష్యా

**115.** లైంగిక వేధింపులకు సంబంధించి కిందివాటిలో సరైంది?

a) లైంగిక చర్య కోసం అభ్యర్థించడం b) అభ్యంతరకరంగా తాకడం

c) అశ్లీలమైన బొమ్మలు, రాతలు చూపడం d) లైంగికంగా అవమానించే మాటలు వాడటం

1) a, b సరైనవి 2) b, c సరైనవి

3) a, b, c సరైనవి 4) a, b, c, d సరైనవి

**116.** ఏ వర్గాల స్థితిగతుల అధ్యయనానికి మండల్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు?

1) షెడ్యూల్డ్ కులాలు 2) షెడ్యూల్డ్ తెగలు 3) వెనుకబడిన తరగతులు 4) మైనార్టీ వర్గాలు

**117.** భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో అధిక విస్తీర్ణంలో సాగవుతున్న పంట ఏది?

1) నూనె గింజలు 2) చెరకు 3) గోధుమ 4) వరి

**118.** భారతదేశ రాష్ట్రాల యూనియన్‌లో వైశాల్యం, జనాభాపరంగా ఆంధ్రప్రదేశ్ ఏ స్థానంలో ఉంది?

1) 11, 12 2) 7, 10 3) 8, 10 4) 10, 10

**119.** భారతదేశంలో అతి పొడవైన పగలు ఏ రోజున వస్తుంది?

1) మార్చి 21 2) జూన్ 21 3) సెప్టెంబరు 23 4) డిసెంబరు 22

**120.** కిందివాటిని జతపరచండి.

| జాబితా - I | జాబితా - II |
|---|---|
| a) రాజ్‌మహల్ కొండలు | i) మధ్యప్రదేశ్ |
| b) అనంతగిరి కొండలు | ii) అరుణాచల్‌ప్రదేశ్ |
| c) మిష్మికొండలు | iii) ఆంధ్రప్రదేశ్ |
| d) మహదేవ్ కొండలు | iv) ఝార్ఖండ్ |

1) a-i, b-ii, c-iii, d-iv 2) a-iv, b-iii, c-ii, d-i

3) a-i, b-iii, c-iv, d-ii 4) a-iv, b-iii, c-i, d-ii

**121.** కిందివాటిని పరిశీలించి సరైన సమాధానాన్ని ఎన్నుకోండి.

a) భారతదేశ తూర్పు తీర మొట్టమొదటి స్టీల్‌ప్లాంట్ - విశాఖపట్నం

b) ఇండియాలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ - బొకారో

c) ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా మాంగనీస్‌కు ప్రసిద్ధి

d) తెల్ల పోనిక్‌వుడ్ బొమ్మలకు కొండపల్లి, లక్కబొమ్మలకు ఏటికొప్పాక ప్రసిద్ధి

1) a, d 2) b, c 3) a, b, c 4) a, b, c, d

**122.** ఆంధ్రప్రదేశ్‌లోని నదులను, అవి ప్రవహించే జిల్లాలతో జతపరచండి.

| **నదులు** | **జిల్లా** |
|---|---|
| a) నాగావళి, వంశధార | i) కృష్ణా |
| b) స్వర్ణముఖి, చెయ్యేరు | ii) కర్నూలు |
| c) తుంగభద్ర, హంద్రీ | iii) చిత్తూరు |
| d) మున్నేరు, పాలేరు | iv) శ్రీకాకుళం |

1) a-i, b-ii, c-iii, d-iv
2) a-iv, b-iii, c-ii, d-i
3) a-iv, b-iii, c-ii, d-i
4) a-ii, b-iii, c-i, d-iv

**123.** కింది అంశాలను పరిగణించండి.

a) 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీలు 17.08%, ఎస్టీలు 5.53%.

b) ప్రతి సంవత్సరం జనవరిలో పులికాట్ సరస్సు నేలపట్టు పక్షుల కేంద్రంలో ఫ్లెమింగ్ బర్డ్స్ ఫెస్టివల్ నిర్వహిస్తారు.

1) a మాత్రమే
2) b మాత్రమే
3) a, b రెండూ సరైనవి
4) a, b రెండూ సరికావు

**124.** గాల్వాన్ నది, గాల్వాన్ లోయ ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదంగా మారాయి?

1) నేపాల్ - ఇండియా
2) ఇండియా - చైనా
3) భూటాన్ - చైనా
4) ఇండియా - మయన్మార్

**125.** తలకోన జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?

1) తెలంగాణ
2) తమిళనాడు
3) ఛత్తీస్‌గఢ్
4) ఆంధ్రప్రదేశ్

**126.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లు - 2014 ను రాష్ట్రపతి ఎప్పుడు ఆమోదించారు?

1) 2014 ఫిబ్రవరి 18
2) 2014 ఫిబ్రవరి 20
3) 2014 మార్చి 1
4) 2014 జూన్ 2

**127.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014 కు సంబంధించి కింది వాటిలో సరైంది?

1) ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో మొత్తం 108 సెక్షన్లు ఉన్నాయి.
2) ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో మొత్తం 12 భాగాలు ఉన్నాయి.
3) ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో మొత్తం 13 షెడ్యూళ్లు ఉన్నాయి.
4) పైవన్నీ

**128.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 10వ షెడ్యూల్‌లో ప్రస్తుతం ఎన్ని సంస్థలను చేర్చారు?

1) 89
2) 109
3) 135
4) 142

**129.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014 లోని ఎన్నో సెక్షన్‌లో రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని, దాని పరిధి గురించి పేర్కొన్నారు?

1) 4 వ సెక్షన్
2) 5 వ సెక్షన్
3) 6 వ సెక్షన్
4) 7 వ సెక్షన్

**130.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014 లోని ఏ భాగంలో రెండు రాష్ట్రాల మధ్య 'ఆస్తులు, అప్పుల పంపకం' గురించి పేర్కొన్నారు?

1) 3 వ భాగం
2) 4 వ భాగం
3) 5 వ భాగం
4) 6 వ భాగం

**131.** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం - 2014 ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పులు, తదితరాల పంపిణీకి తీసుకున్న ప్రమాణాలకు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?

a) భౌగోళిక ప్రాతిపదికన ఆస్తులను విభజించారు.

b) జనాభా ప్రాతిపదికన అప్పులను విభజించారు.

c) వినియోగం ప్రాతిపదికన విద్యుత్‌ను కేటాయించారు.

d) వసూలు కావలసిన పన్నులను భౌగోళిక ప్రాతిపదికన, తిరిగి చెల్లించాల్సిన పన్నుల భారం (టాక్స్ రిఫండ్) జనాభా ప్రాతిపదికన కేటాయించారు.

1) a, b సరైనవి

2) b, c సరైనవి

3) a, b, c సరైనవి

4) a, b, c, d సరైనవి

**132.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014లోని వివిధ నిబంధనల కింద అవశేష ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన మొత్తం 14 రకాల హామీలకు సంబంధించి కింది వాటిలో సరైనవి?

a) గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రం, విద్యాసంస్థల ఏర్పాటు

b) ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్థానాల పెంపు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ఏర్పాటు

c) ఏపీలోని వెనుకబడిన 7 జిల్లాల కోసం ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ

d) పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సాయం, రాజధాని నిర్మాణానికి ఆర్థికపరమైన మద్దతు

1) a, b సరైనవి　　2) a, b, c సరైనవి

3) b, c, d సరైనవి　　4) a, b, c, d సరైనవి

**133.** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం - 2014లోని సెక్షన్ 26(1) ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సీట్ల సంఖ్యను 175 నుంచి ఎంత వరకు పెంచవచ్చని పేర్కొన్నారు?

1) 193　2) 209　3) 215　4) 225

**134.** ప్రపంచం నుంచి దారిద్ర్యం, ఆకలి బాధలను తరిమి వేయాలనే ధ్యేయంతో సహస్రాబ్ది లక్ష్యాల (Millennium Development Goals - MDG) స్థానంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల అజెండాను 2015 సెప్టెంబరు 25-27 మధ్య ఐక్యరాజ్యసమితి సమావేశం ఆమోదించింది. 2016 జనవరి నుంచి 2030 డిసెంబరు నాటికి వీటిని సాధించాలని తలపెట్టింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో అయిదోది...?

a) మహిళలు, బాలికలకు సమానత్వం, సాధికారత

b) సమ్మిళిత వృద్ధి

c) నీరు, పారిశుద్ధ్య నిర్వహణ

d) పౌష్టికాహారం అందించడం

1) a　2) b, c, d　3) c, d　4) d

**135.** ఆర్థిక సమ్మిళితత్వం ప్రధాన లక్ష్యంగా 2014 ఆగస్టు 28 న ప్రధానమంత్రి జన్‌ధన్‌యోజన (పీఎంజేడీవై) పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. 2020 ఆగస్టు 12 నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మొత్తం మహిళా లబ్ధిదారుల సంఖ్య?

1) 22.23 కోట్లు　　2) 25.63 కోట్లు

3) 40.29 కోట్లు　　4) 14.66 కోట్లు

**136.** "అంతర్జాతీయ లింగ వ్యత్యాస సూచిక నివేదిక 2020" ప్రకారం భారత్ 112వ స్థానంలో ఉంది. లింగ సమానత్వం, మన దేశాభివృద్ధిలో మహిళ భాగస్వామ్యానికి సంబంధించి వివిధ రంగాల్లో స్త్రీల స్థానం గురించి కిందివాటిలో సరైన జవాబులను గుర్తించండి.

i) ఆర్థిక భాగస్వామ్యం, అవకాశం — a) 112 వ స్థానం

ii) విద్యలో సాధించింది — b) 149 వ స్థానం

iii) ఆరోగ్యం, జీవన విధానం — c) 18 వ స్థానం

iv) రాజకీయ సాధికారత — d) 150 వ స్థానం

1) i-b, ii-a, iii-d, iv-c
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-b, ii-c, iii-d, iv-a
4) i-b, ii-a, iii-c, iv-d

**137.** గ్రామీణస్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులు, విత్తనాల నిల్వకు ఎవరికి అవకాశం కల్పిస్తున్నారు?

1) పొదుపు సంఘాలు
2) మహిళా స్వయం సహాయక సంఘాలు
3) కౌలు రైతులు
4) పైవారందరూ

**138.** ఆడ శిశువు పట్ల విచక్షణ కారణంగా ప్రపంచం ఏటా 10 కోట్ల మంది మహిళలను కోల్పోతోందని తెలిపిన ఆర్థికవేత్త

1) రాగ్నార్ ఫ్రిష్
2) డా. మన్మోహన్‌సింగ్
3) అమర్త్యకుమార్‌సేన్
4) డా. సి. రంగరాజన్

**139.** మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు. 2020 సంవత్సర అంతర్జాతీయ మహిళా దినోత్సవ నినాదం?

1) నేను సమతా తరాన్ని: మహిళా హక్కులు సాధిస్తా
2) మహిళల్లో అక్షరాస్యత సాధించడం
3) మహిళలు ఆర్థిక భాగస్వామ్యం
4) ఏదీకాదు

**140.** వన్‌స్టాప్ సెంటర్ పథకానికి సంబంధించి కింది వాటిలో సరైనవి?

1) లైంగిక వేధింపులు, హింసకు గురయ్యే బాధిత మహిళలకు వైద్యసాయం అందించడం
2) న్యాయ, పోలీస్ సహాయం, కౌన్సెలింగ్
3) 2020-21 కేంద్ర బడ్జెట్‌లో రూ. 385 కోట్లు కేటాయించారు.
4) పైవన్నీ

**141.** రాష్ట్రంలో జనతా బజార్ల ప్రధాన లక్ష్యం?

1) రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు స్థానికంగా మార్కెట్ కల్పించడం
2) పాలు; రొయ్యలు, చేపలు లాంటి ఆక్వా ఉత్పత్తులను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం
3) రైతుల ఉత్పత్తులు కొనుగోలు చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవడం
4) పైవన్నీ

**142.** 2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో లింగ నిష్పత్తి (స్త్రీ-పురుష నిష్పత్తి) 943. తక్కువ లింగ నిష్పత్తి నమోదైన రాష్ట్రం?

1) హరియాణా
2) సిక్కిం
3) పంజాబ్
4) ఏదీకాదు

**143.** కిందివాటిలో అధిక లింగ నిష్పత్తి నమోదైన రాష్ట్రాలను జతపరచండి.

| | |
|---|---|
| a) కేరళ | i) 996 |
| b) తమిళనాడు | ii) 1084 |
| c) ఆంధ్రప్రదేశ్ | iii) 992 |
| d) మణిపూర్ | iv) 997 |

1) a-ii, b-i, c-iv, d-iii
2) a-i, b-ii, c-iii, d-iv
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-iv, b-ii, c-iii, d-i

**144.** బేటీ బచావో, బేటీ పడావో (ఆడపిల్లలను సంరక్షించండి, ఆడపిల్లలను చదివించండి) పథకానికి సంబంధించిన సరైనవి గుర్తించండి.

a) భారతదేశంలో లింగనిష్పత్తి (0-6 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి 1000 మంది బాలలకు బాలికల సంఖ్య) 2001, 2011 సంవత్సరాల మధ్య 927 నుంచి 918కి క్షీణించింది. ఈ పరిస్థితిని సరిదిద్దే ప్రయత్నంలో కేంద్రప్రభుత్వం 'బేటీ బచావో, బేటీ పడావో' పథకాన్ని హరియాణాలోని పానిపట్‌లో ప్రారంభించింది.

b) లింగనిర్ధారణ ఆధారంగా ఆడశిశువుల పుట్టుకను నిరోధించే పద్ధతిని అడ్డుకోవడం దీని ముఖ్య ఉద్దేశం.

c) ఆడ శిశువు బతుకు, రక్షణను పదిలం చేయడం

d) ఆడ శిశువు విద్య, భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం

1) a, b, c, d 2) b, c, d 3) c, d 4) d

**145.** 2019-20 కేంద్ర బడ్జెట్‌లో స్వయం సహాయ సభ్యులకు (Self Help Groups - SHG's) వారి జన్‌ధన్ ఖాతాల నుంచి ఎంత ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకునే సదుపాయం కల్పించారు?

1) 3 వేల వరకు 2) 4 వేల వరకు 3) 5 వేల వరకు 4) 6 వేల వరకు

**146.** వైఎస్ఆర్ ఆసరా పథకం ప్రధాన లక్ష్యం?

1) స్వయం సహాయక సంఘాల మహిళలను రుణ విముక్తులను చేయడం

2) స్వయం సహాయక సంఘాల పునరుజ్జీవనానికి, మహిళల జీవన ప్రమాణాలను పెంచడం

3) 1, 2

4) బీమా సదుపాయం కల్పించడం

**147.** వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం ప్రధాన లక్ష్యం?

1) స్వయం సహాయక బృందాల మీద ఉన్న వడ్డీ భారాన్ని తగ్గించడం

2) స్వయం సహాయక సభ్యుల్లో ఎప్పటికప్పుడు రుణాలు తిరిగి చెల్లించే సంస్కృతిని ప్రోత్సహించడం

3) 1, 2

4) పెట్టుబడిని ప్రోత్సహించడం

**148.** వైఎస్ఆర్ ఆసరా పథకానికి సంబంధించి కిందివాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?

a) రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8.71 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 87 లక్షల మంది మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా నాలుగు వాయిదాల్లో 27,168 కోట్లు అందిస్తారు.

b) తొలివిడతగా 2020, సెప్టెంబరు 11న రూ. 6,792 కోట్లు మహిళల పొదుపు సంఘాలకు ఆసరాగా వారి సంఘం ఖాతాల్లో జమ చేస్తారు.

www.eenadupratibha.net

c) ఈ డబ్బును మహిళలు వారి వ్యక్తిగత, కుటుంబ అవసరాలకు, జీవనోపాధికి వాడుకోవచ్చు. లేదా వ్యాపారాలకు ఉపయోగించుకోవచ్చు.

d) 2019, ఏప్రిల్ 11 నాటికి వాణిజ్య, సహకార బ్యాంకుల్లో నిల్వ అప్పు ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ పథకం వర్తిస్తుంది.

1) a, b, c, d 2) b, c, d 3) c, d 4) d

**149.** 2020-21 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ కేటాయింపుల ఆధారంగా కింద పేర్కొన్న జాబితా-Aను జాబితా-Bతో జతపరచండి.

| జాబితా – A | జాబితా – B |
|---|---|
| a) డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు | i) 389.89 కోట్లు |
| b) పట్టణ స్వయం సహాయక సభ్యులకు వైఎస్ఆర్ ఉచిత వడ్డీ రుణాలు | ii) 975.19 కోట్లు |
| c) వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ | iii) 1,365.08 కోట్లు |
| d) వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం | iv) 1,250 కోట్లు |

1) a-ii, b-i, c-iv, d-iii
2) a-i, b-ii, c-iii, d-iv
3) a-iv, b-iii, c-ii, d-i
4) a-i, b-iii, c-iv, d-ii

**150.** 2019-20 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ఆధారంగా రాష్ట్రంలో అధిక సెజ్‌లు ఉన్న జిల్లాలు?

1) విశాఖపట్నం
2) శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు
3) 1, 2
4) ఏదీకాదు

## KEY

1-1; 2-2; 3-3; 4-3; 5-3; 6-1; 7-3; 8-3; 9-1; 10-1; 11-4; 12-2; 13-1; 14-4; 15-3; 16-4; 17-3; 18-1; 19-2; 20-1; 21-2; 22-1; 23-3; 24-3; 25-2; 26-2; 27-4; 28-1; 29-4; 30-3; 31-4; 32-1; 33-2; 34-3; 35-2; 36-3; 37-1; 38-2; 39-4; 40-4; 41-1; 42-3; 43-2; 44-3; 45-1; 46-2; 47-4; 48-3; 49-1; 50-1; 51-4; 52-4; 53-4; 54-2; 55-3; 56-1; 57-2; 58-3; 59-2; 60-2; 61-2; 62-4; 63-3; 64-3; 65-2; 66-4; 67-2; 68-3; 69-1; 70-3; 71-4; 72-3; 73-4; 74-2; 75-1; 76-2; 77-2; 78-2; 79-2; 80-3; 81-1; 82-4; 83-2; 84-4; 85-2; 86-4; 87-1; 88-2; 89-1; 90-3; 91-4; 92-1; 93-4; 94-2; 95-4; 96-1; 97-3; 98-4; 99-3; 100-1; 101-2; 102-4; 103-3; 104-1; 105-4; 106-1; 107-1; 108-4; 109-4; 110-4; 111-2; 112-3; 113-2; 114-1; 115-4; 116-3; 117-4; 118-2; 119-2; 120-2; 121-4; 122-2; 123-3; 124-2; 125-4; 126-3; 127-4; 128-4; 129-2; 130-4; 131-4; 132-4; 133-4; 134-1; 135-1; 136-1; 137-2; 138-3; 139-1; 140-4; 141-4; 142-1; 143-1; 144-1; 145-3; 146-3; 147-3; 148-1; 149-1; 150-3.

**ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని సబ్జెక్టు నిపుణులు రూపొందించారు.**